మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

గొర్రె కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..

కల్వకుర్తి,జూలై 31 ప్రభాతవార్త: గొర్రె కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో 12 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత గొర్రెల పంపిణీను సద్వినియోగం చేసుకొని 2వవిడత ద్వారా గొర్రెలను పంపిణీ చేస్తున్నామని,గొర్రెల పంపిణీ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముందుచూపుతో మాంసం ఉత్పత్తిలో మొదటి స్థానంలో నిలిచామని, గొర్రెల పంపిణీ ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ పథకం ఎంతో లబ్ధి అవుతుందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను గొంగడితో సన్మానించి గొర్రెపిల్లను బహుమతిగా అందించారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు,కల్వకుర్తి మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, నాయకులు రాజు, మల్లేష్, వట్టెపు కిశోర్ తదితరులు ఉన్నారు.

గొర్రెలను అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి, జులై 31 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశహాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలద్వారా 135 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులలో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 17 దరఖాస్తులు,విద్యాశాఖ2,భూ సర్వే2,భూసమస్యలు,ఇతర సమస్యలకు సంబంధించి 114 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లాఅధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూలై31 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిమిస్తూ ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి కలెక్టర్ ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంకోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 128ఫిర్యాదులు వినతులు వచ్చాయి. అందులో ధరణికి సంబంధించి 100 వినతులు రాగా, వివిధ శాఖలకు సంబంధించిన 28 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావు, డీఆర్‌డీఓ నర్సింగ్‌రావు, ఈడియం నరేష్, పీఎస్ ఖాజామైనుద్దిన్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

పిటిషన్లు వెంటనే పరిష్కరించాలి:డీఎస్పీ

నారాయణపేట ప్రతినిధి,జులై 31 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమం డీఎస్పీ సత్యనారాయణ డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు. సోమవారం మొత్తం 6 ఫిర్యాదులు స్వీకరించి వాటిని చట్ట ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకుని వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండే వాటికి సంబంధించిన గల కారణాలను ఫిర్యాదుదారులకు ఫోన్ చేసి తెలపాలని చెప్పారు. అలాగే భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారా పరిష్కరించుకోవలని పిటిషనర్లకు చెప్పారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో లేకుండా చూడాలని ఎలాంటి సమస్యలు ఉన్న పై అధికారుల దృష్టిలో ఉంచి పరిష్కరించి ప్రజలకు న్యాయం అందే విధంగా చూడాలని ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100,112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీఎస్పీ

బాధితులకు అండగా ఉండాలి:ఎస్పి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త : వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, వారికి న్యాయం దొరుకుతుందనే భరోసానివ్వాలని ఎస్పీ నరసింహ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి వివిధ సమస్యలతో 8మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఎస్పీకి వివరించారు.ఈసందర్భంగా ఎస్పీ సాధ్య మైనంతర వరకు మండల పోలీస్ స్టేషన్లలోనే ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులకు సంబంధించి ఆయా స్టేషన్ల పరిధిలోని ఎస్సైలతో ఎస్పీ మాట్లాడారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఎప్పటికప్పుడే పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు తప్పనిసరి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై, చట్టవ్యతిరేఖ కార్యకలాపాలు సాగించేవారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ నరసింహ

పేద ప్రజలకు సీఎం సహాయనిధి గొప్పవరం..

సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,జులై 31 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్దిదారులలో మధునాయక్‌కు చికిత్స నిమిత్తం రూ.60వేలు, హున్యనాయక్‌కు రూ.32వేలు, గోవిందమ్మకు రూ. 30 వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైనదని పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50 శాతం డబ్బుల రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని కరోఆ కష్టకాలంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ్, సర్పంచ్ వీరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు పోరుగడ్డ..!

- రాష్ట్రాన్ని లిక్కర్ తెలంగాణగా మార్చారు..
- రైతులను, నిరుద్యోగులను ఆగం చేశారు..
- సీఎం చేస్తానని దళితులకు వెన్నుపోటు..
- బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడు ఒక్కటే..
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త : తెలంగాణలో ఏ మార్పు వచ్చినా, ఏ పోరాటం జరిగినా దాని మూలాలు పాలమూరు నుంచే ఉంటాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఖబీజేపీ మహార్యాలీ' కి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని లిక్కర్ తెలంగాణగా మార్చారని, ఏ ఊళ్లో చూసినా లిక్కర్ షాపులు వెలుస్తున్నాయని, బెల్టు షాపులు అయితే వందల్లో ఉన్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ 4కోట్ల ఇండ్లు కట్టించారని చెప్పారు. తెలంగాణలో కూడా పేదలు ఉన్నారని వారికి ఇండ్లు కట్టిస్తే ప్రతి ఇంటి ఖర్చుకు సాయం చేస్తామని ప్రధాని చెప్పారనే విషయాన్ని గుర్తు చేశారు. కానీ కేసీఆర్ ఎన్నికల సమయంలో అల్లుడు పండుగకు వస్తే పడుకోవడానికి జాగలేదు, గొర్రెలు, బర్రెలకు జాగలేదు, పెద్ద డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానని అధికారంలోకి వచ్చారని ఇప్పుడు ఆ ఇండ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. పేదలకు ఇండ్లు కట్టివ్వక పోగా కేసీఆర్ మాత్రం నిజాం కట్టుకున్నట్లు 10ఎకరాల్లో ఇల్లు కట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి కంటోన్మెంట్ ఏరియాలో 10ఎకరాల స్థలాన్ని కేటాయించారని, సందెట్లో సడెమియాలా ఆయన కూడా 11ఎకరాలు తీసుకున్నారని ఆరోపించారు. ప్రతి అసెంబ్లీ పార్టీ ఆఫీసులు కడుతున్నారే తప్పా, పేదలకు మాత్రం ఇండ్లు కట్టించకపోడం దురదృష్టకరమన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని అధికారంలో ఉంచాల్సిన అవసరం లేదని,రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు.దళితుడిని సీఎం చేస్తానని చెప్పి వెన్నుపోటు పొడిచాడని, ప్రతి ఎన్నికల్లో కేసీఆర్ హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడుతున్నాడని అన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఖ నాకు సీఎం పదవి వొద్దు , నేను నా ముసలిది ఉన్నాంగ అని చెప్పి అధికారం వచ్చి మొదటిరోజు నుంచే హామీలన్నీ తుంగలో తొక్కుతున్నారన్నారు. రైతులను నిలువునా ముంచుతున్నాడని ఫైర్ అయ్యారు. 2018 ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని, ఎరువులు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారని కానీ రుణమాఫీ చేయలేదన్నారు. రుణాలు మాఫీ అవుతాయని రైతులు తీసుకున్న అప్పులు కట్టుకోలేకపోయారన్నారు. దీంతో బ్యాంకర్లు వారి అకౌంట్లను డీఫాల్టర్‌గా మార్చడంతో రైతులకు కొత్త అప్పులు పుట్టక గోస పడుతున్నారని పేర్కొన్నారు.నీళ్లు,నిధులు,నియామకాల కోసం పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క కుటుంబానికి కూడా న్యాయం జరగలేదన్నారు.ఒక్కరికీ కూడా ఉద్యోగం రాలేదన్నారు. వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా తొమ్మిదేండ్లుగా ఒక్క డీఎస్సీ కూడా వేయలేదన్నారు. గత ఏడాది నిరుద్యోగ భృతి రూ.3016 ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. టీఎస్‌పీఎస్‌సి పేపర్ లీకేజీతో 30లక్షల మంది జీవితాల్లో నిప్పులు పోశాడని విమర్శించారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అని మోసం చేశాడని, ప్రతి నియోజకవర్గంలో 100పడకల ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చివిమర్శించాడన్నారు. కేసీఆర్‌కు పేదలు బాగుపడడం ఇష్టం లేదని, తొమ్మిదేండ్లుగా ఒక్కొ కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. తెలంగాణలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఎక్కువ అధికారంలో ఉంటే అంత దోచుకుంటారని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, మాజీ మంత్రి పీ చంద్రశేఖర్, ప్రదీప్‌కుమార్, టీ ఆచారి, నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, కాంతారావు, భరత్‌గౌడ్, బాలత్రిపుర సుందరి, పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

సభలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

నెలాఖరులోగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ..!

గతంలో ఎవరైనా ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం చేశారా
కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 31 ప్రభాతవార్త : జడ్చర్ల మున్సిపాలిటీలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు సంబంధించి పూర్తి కార్యాచరణ, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరుపుతున్నామని, దాదాపు 800ల ఇండ్లకు సంబంధించి పూర్తిగా నిరుపేదలు, ఇల్లులేని వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందజేస్తామని స్పష్టం చేశారు. అధిక శ్రావణమాసం కావునా ఆగస్టు నెలాఖరులోగా లబ్దిదారులకు ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. విడతల అర్హులందరికి ఇండ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ... పేదింటి ఆడబిడ్డ పెళ్లికి గత ప్రభుత్వాలు, నాయకులుగాని ఎవరైనా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారా అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో (42) మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి భరోసాతో పేదలు నేడు దర్జాగా పెళ్లిళ్లు చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వాలు అంటే పథకాలు అమలు చేశాయా ఒకసారి ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం పొందిన, వివిధ పథకాల ద్వారా లబ్ది గ్రామాల్లో చర్చ జరపాలని, మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ పిట్టల మురళి, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, చైతన్య చౌహాన్,నందకిశోర్‌గౌడ్,ఆలూరిశశికిరణ్,తహసిల్దార్ లక్ష్మినారాయణ,నాయకులు ఇమ్ము, శ్రీకాంత్, శ్రీశైలం యాదవ్,నాగిరెడ్డి, టైగర్ నరసింహులు, హఫీజ్ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అచ్చంపేట కమలంలో కల్లోలం..!

అచ్చంపేట, జూలై 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని కమల దళపతులు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సంగతి విధితమే. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఎలక్షన్ బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కమలదళంలో కదనోత్సాహం వెల్లువిరుస్తోంది. అచ్చంపేటలో మాత్రం బీజేపీ రెండు వర్గాలుగా చీలిపోయి కమలంలో కల్లోలం సృష్టిస్తోంది. గతంలో ఇన్‌చార్జిలుగా ఉన్న దేవని సతీష్ మాదిగ, శ్రీకాంత్ భీమాల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. అధిఎత్యం, పార్టీపై పట్టు కోసం ఇరువురు నేతలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. అధిష్టానం దేవని సతీష్‌మాదిగకా, శ్రీకాంత్ భీమాకా మొగ్గు చూపుతుందా, మా దారి ఎటు అని అచ్చంపేట బీజేపీ శ్రేణుల్లో ఆందోళన, అయోమయం నెలకొంది. ఓ వైపు బీఆర్ఎస్, మరో వైపు కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ఎన్నికలు నేడో, రేపో అన్నట్లుగా ప్రచారం నిర్వహిస్తుంటే అచ్చంపేట కమల దళం మాత్రం ఇరువర్గాల మధ్య కమలం నలిగిపోతుంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడిపోతున్నారు. నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అచ్చంపేట ఇన్‌చార్జిగా ఉన్న మేడిపూర్ మల్లేశ్వర్ ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో కనిపించకపోవడంతో పార్టీకి పెద్ద దిక్కు లేకపోవడం వల్ల కార్యకర్తలు అసంతృప్తిలో ఉన్నారు. ఆ సందర్భంలోనే దేవని సతీష్ మాదిగ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్‌లో పనిచేసిన శ్రీకాంత్ భీమా స్వచ్ఛంద సంస్థ పేరుతో నల్లమల్ల ప్రాంతంలోని చెంచు పెంటల్లో జీవిస్తున్న ప్రజలకు వైద్య సేవలతో పాటు ఆహారాన్ని అందిస్తూ ఎప్పటికప్పుడు వారి కష్టా సుఖాల్లో పాలు పంచుకొని అచ్చంపేటలో బీజేపీ పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీ మార్పులో దేవని సతీష్ మాదిగకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడంతో పార్టీ పటిష్టత కోసం పనిచేయడం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. శ్రీకాంత్ భీమాకు పార్టీ పదవులు దక్కక పోవడంతో నిరుత్సాహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదంతా ఒక ఎత్తైతే... ఇరువురు నాయకులు నియోజకవర్గంలో ఉన్న బీజేపీ కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం శోచనీయంగా మారింది. కొంత మంది కార్యకర్తలను తమ వెంట తిప్పుకుంటూ దేవాలయాలు, చర్చీలు, మస్జీద్‌లు నిర్మాణాలకు విరాళం రూపంలో డబ్బులు ఖర్చు చేస్తున్నారే తప్ప గ్రామాల్లో పార్టీ పటిష్టత కోసం పనిచేసిన కార్యకర్తలను మాత్రం విస్మరిస్తున్నారని చెప్పుకోవచ్చు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కార్యక్రమం నిర్వహించిన ఉన్న కొంత మంది కార్యకర్తల్లోనే సగానికి పైగా సమాచారమివ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పార్టీ బలహీన పడుతోందని పూర్వపు బీజేపీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న బీజేపీ నాయకులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పదవుల్లో ఉన్న నాయకులు కొంత మంది శ్రీకాంత్ భీమా, మరికొంత మంది దేవని సతీష్ మాదిగలకు జై కొడుతూ వర్గాలుగా విడిపోయి ఎవరి దారి వారిదే అన్నట్లుగా కార్యక్రమాలు నిర్వహించడం మొదలు పెట్టడంతో మరింత బలహీనంగా బీజేపీ అచ్చంపేటలో మారింది.

శ్రీకాంత్ భీమా

- దేవని సతీష్, శ్రీకాంత్ భీమాల మధ్య కోల్డ్‌వార్...
- అయోమయంలో అచ్చంపేట బీజేపీ శ్రేణులు
- ఎవరికి వారే యమునా తీరు...

దేవని సతీష్ మాదిగ

స్వచ్ఛంద సంస్థతో చెంచు పెంటల్లో సేవా కార్యక్రమాలు అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న చెంచు పెంటల్లో జీవిస్తున్న ప్రజలకు స్వచ్ఛంద సంస్థ పేరుతో పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఆ ప్రజల జీవన విధానంలో మార్పు తెచ్చేందుకు తనకున్న దాంట్లో కొంత ఆర్థిక సహయ సహకారాలు, తినడానికి తిండి గింజలు, నిత్యావసర వసతులను కల్పిస్తూ బాసటగా నిలుస్తున్నారు శ్రీకాంత్ భీమా. గతంలో పనిచేసిన ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ సంస్థలకు అనుగుణంగానే సేవా కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంతంలో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తూ అడవి బిడ్డలకు అండగా నిలుస్తున్నారు. సుమారు 80 చెంచు పెంటలు శ్రీకాంత్ భీమాకు ఏకగ్రీవ మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర కమిటీలో ఎలాంటి పదవులు లేకపోయిన పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా ఉంటూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కార్యకర్తలతో మమేకమై సహాయ సహకారాలను అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయిలో పదవులు ఉన్న పార్టీ బలోపేతానికి అనాసక్తి....

అచ్చంపేట నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా నిలుస్తామని సమావేశాలు నిర్వహించడం తప్ప క్రిందిస్థాయి కార్యకర్తలను గుర్తించి వారిని పార్టీకి పనిచేసే విధంగా కృషి చేయకపోవడం ఒక ఎత్తైతే... నియోజకవర్గంలో అధికార పార్టీని టార్గెట్ చేసి సమావేశాలు నిర్వహించడమే - మిగతా4లో..

ఎసిబి వలలో చిక్కిన పంచాయతీ కార్యదర్శి..!

మహ్మదాబాద్,జులై31 ప్రభాతవార్త : మహ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి పాండురంగయ్య లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డారు. ఏసిబి డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నంచర్ల గ్రామానికి చెందిన సేవకులు సువర్ణ ఎన్ ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా ఐదు లక్షలు మంజూరయ్యాయి. ఈమె గ్రామంలో శివాలయం నుండి బాలరాజు ఇంటివరకు, పుల్లరి నర్సింలు ఇంటి నుండి పుష్పలత ఇంటి వరకు సిసి రోడ్డు పనులు చేపట్టారు. మార్చి 2022 వరకు పనులను పూర్తి చేశారు. ఏఈ,ఈలు ఎంబిలు పూర్తిచేసి మొదటవిడత నాలుగు లక్షలు, రెండో విడత రూ.41,320 చెక్కులు అదించారు. చెక్కులపై సంతకాలు కావాలంటే 20 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.అంత ఇచ్చుకోలేనని రూ.9వేలు ఇస్తానని ఆమె ఒప్పందం చేసుకున్నారు. పథకం ప్రకారం ఏసిబి అధికారులను ఆశ్రయించారు. వారిసూచనల ప్రకారం సోమవారం నంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి రూ.9వేలు ముట్ట చెబుతుండగా అక్కడే ఉన్న ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిపై కృష్ణ మూర్తి, నాంపల్లి ప్రత్యేక కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఇన్స్‌పెక్టర్లు లింగస్వామి, ఎస్ఎచె జిలాని సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి తీసుకున్న డబ్బులు ఏసీబీకి చిక్కిన దృశ్యం

ఆన్‌లైన్ ఇసుక రవాణా పునరుద్ధరణ : కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,జులై 31 ప్రభాతవార్త : ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ చేసుకున్న వారికి ఇసుక రవాణాను పునరుద్ధరించినట్లు నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల కారణంగా కొన్ని రోజులుగా ఇసుక రవాణాను నిలిపివేసినట్లు తెలిపారు. వాగుల్లో నీటి ప్రవాహం అధికంగా ఉన్న కారణం

దేవరకద్రలో దోంగతనం

- రూ.2లక్షల40వేలు ఎత్తుకెళ్ళిన దొంగలు.. - సంఘటన స్థలాన్ని సందర్శించిన సిఐ

దేవరకద్ర,జులై 31 ప్రభాతవార్త: దేవరకద్ర లో దొంగతనం జరిగింది.ఎస్ఐ వెంకటేశ్ కథ నం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నా యి. స్థానికుడైన గోపి అశోక్ తన తల్లి,తం డ్రులు కూలిపనికి వెళ్ళగా ఎప్పటిలాగానే ఇం టికి తాళం వేసి బయటకు వెళ్ళిపోయాడు. అయితే అశోక్ ఇంట్లో ఎవరు లేని సమయం లో గుర్తుతెలియని వ్యక్తులు ఆ ఇంట్లోకి ప్రవే శించి కారు కొనుగోలుచేయడానికి దాచిపెట్టిన రూ.2లక్షల40వేల రూపాయలను దొంగలు ఎత్తుకెళ్ళారు.ఈ విషయాన్ని గమనించిన అశోక్ పోలీసులుకు ఫిర్యాదు చేశారు.దీంతో ఈ విషయం తెలుసుకొన్న భూత్‌పూర్ సిఐ రామకృష్ణ దేవరకద్రకు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. భాదితుడితో మాట్లాడి అన్ని విషయాలు అడిగితెలుసుకొన్నారు.ఈ సంఘటన పై భాదితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు.

కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపుతున్న నియోజకవర్గ ప్రజలు..

సరితమ్మ గొప్ప మనసుకు మేము ఎల్లప్పుడు తోడుంటాం

జడ్పీ చైర్‌పర్సన్ సరిత , బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

గద్వాల ప్రతినిధి,జులై 31 ప్రభాతవార్త : గ ద్వాల మండలం పూడూరు గ్రామ బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు జడ్పీ క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, బండ్ల చంద్రశేఖర్‌రెడ్డిల సమక్షంలో మాజీ సర్పంచ్ ఈశ్వర్‌నాయుడు ఆధ్వర్యంలో 180 మంది పూడూరు గ్రామ బిఆర్ఎస్, బిజెపి కార్యక ర్తలు సరిత తిరుపతయ్య చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

వృద్దురాలికి ఆర్థిక సహాయం

కల్వకుర్తిరూరల్, జులై 31 ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన కేశమల్ల చెన్నమ్మ మూత్రపిండాల వ్యాధితో బాధపడు తున్నది. గ్రామస్తుల ద్వారా విషయం తెలు సుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి స్పందిం చి వృద్దురాలు చెన్నమ్మకు స్థానిక నాయకుల తో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించా రు.ఫౌండేషన్ ద్వారా చెన్నమ్మకు అన్ని విధా లుగా అండగా ఉంటామన్నారు. ఫౌండేషన్ స్థాపించి నియోజకవర్గంలో అనేక సేవా కా ర్యక్రమాలు చేపడుతున్నట్లు యువజన కాం గ్రెస్‌నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, రామకిష్టయ్య, లక్ష్మయ్య,శ్రీనివాస్,యాదయ్య,బాలయ్య, రవి, వీరేష్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీపతిరాజు, ఆవ గణేష్,హసన్,శేఖర్,జూలూరి బాలకృష్ణ, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో బుచ్చన్నగౌడ్‌కు నివాళులు...

వెల్దండ, జూలై 31 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాలె బుచ్చన్నగౌడ్ పాత్ర వెలకట్ట లేనిదని వెల్దండ మండల గౌడ సం ఘం అధ్యక్షులు మట్టవెంకటయ్యగౌడ్ అన్నా రు. వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బ స్టాండ్‌లో సోమవారం గౌడ సంఘం ఆధ్వ ర్యంలో మలిదశ ఉద్యమకారుడు మాలె బు చ్చన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు నా గరాజుగౌడ్, తాలూకా యూత్ ఉపాధ్యక్షులు విష్ణుగౌడ్, గౌడ సంఘం నాయకులు ఆంజనే యులు గౌడ్, శ్రీనుగౌడ్, మట్ట నిరంజన్‌గౌడ్, కొము రయ్య, రవి, భరత్‌గౌడ్, సాయిబాబాగౌడ్, రఘుగౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ క్యాబినెట్ అడిషనల్ ట్రెజరర్‌గా రవికుమార్ ఎన్నిక

మక్తల్,జులై 31 ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆఫ్‌కు సంబంధించిన లయన్స్ ఎ.రవికుమార్‌ను డిస్ట్రిక్ 320ఎ ఇన్నర్ క్యాబినెట్ అడిషనల్ ట్రెజరర్ రూరల్ ఇంఛార్జిగా నియమితులైన సందర్భంగా శంషాబాద్‌లోని ఎన్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం డిస్ట్రిక్ట్ 320ఎ గవర్నర్ లయన్ హరినారాయణ భట్, డిస్ట్రిక్ట్ 320ఎ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ ఎం.వి.చారిలు అభినందనలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఇన్నర్ క్యాబినెట్‌లో తొలిసారిగా అవకాశం రావడం అందులో రూరల్ క్లబ్స్‌కు ట్రెజరర్ ఇంఛార్జి బాధ్యతలు అప్పజెప్పడం అరుదైన అవకాశం రావడం చాలా సంతోషదాయకమైనటు వంటి విషయం అన్నారు. ఇందుకు ప్రత్యేకంగా డిస్ట్రిక్ గవర్నర్ లయన్ హరినారాయణ భట్, లయన్ ఎంవి చారి డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మక్తల్ భీమాకు అవకాశం కల్పించడంలో 320ఎ క్యాబినెట్‌కు సంబంధించి లయన్స్ ప్రతినిధులు, మాజీ గవర్నర్‌ర్లకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సీనియర్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు అభినందనలు తెలిపారు.

జడ్చర్ల మహిళా కాంగ్రెస్ నియోజకవర్గం కో ఆర్డినేటర్‌గా డా. మీనాక్షి

నవాబ్‌పేట,జులై31 ప్రభాతవార్త : నవాబ్‌పేట మండలానికి చెందిన జడ్చర్ల నియోజకవర్గం మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు డా. మీనాక్షిని జడ్చర్ల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా నియమితు లయ్యారు. మంగళవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సు నితరావు నియామకపత్రాన్ని జారీ చేయనున్నారు. నవాబ్‌పేట మం డలానికి చెందిన డా.మీనాక్షి జడ్చర్ల నియోజకవర్గ మహిళా కాంగ్రె స్ అధ్యక్షురాలుగా కొనసాగనున్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ,ప్రజల సమస్యలపై ఆందోళన చేపడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పటిష్టతకు పని చేస్తూ కాంగ్రెస్ ఎమ్మె ల్యేలను గెలిపించుకోవడానికి కృషి చేస్తానని తెలి పారు. తనను నియమిస్తున్నందుకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునితరావుకు, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, క్రమశిక్షణ కమిటి ఛైర్మన్ చిన్నారెడ్డికి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డికి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంతకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఖబర్దార్ సోయం బాపురావు.. ఖబర్దార్ బిజెపి..!

బంజారా (లంబాడీల) ఐక్యత వర్ధిల్లాలి

సోయం బాపురావును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

రాజకీయ లబ్ధికోసం బిజెపి కులాల మధ్య చిచ్చు

నవాబ్‌పేట,జులై 31 ప్రభాతవార్త : గిరిజనులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి సోయం బాపురావును పార్టీనుండి సస్పెండ్ చేయాలని సోమవారం గిరిజన సంఘాల నాయకులు నిరసన తెలిపారు. గిరిజనులు (లంబాడీల)ను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదిలాబాద్ జిల్లా బిజెపి ఎంపి సోయం బాపురావును పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ, ఎంపి పదవికి అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. యన్మన్‌గండ్ల గేట్ నుండి నవాబ్‌పేట అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా సేవాలాల్ సేన ఉపాధ్యక్షులు లావుడియా ప్రేమ్‌కుమార్ నాయక్, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

25.6 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం..

- కోయిలకొండ,అంకిళ్ల వాగుల నుండి వచ్చి చేరుతున్న నీరు

దేవరకద్ర,జులై 31 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటి పారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమ ట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ నుండి ప్రాజెక్లుకు కృష్ణజలాల తరలింపు ఇటీవల నిలిపివేశారు.వర్షాలు పడు తుండటంతో వాటిని నిలిపివేశారు.వర్షాలు కురుస్తుండటం తో కోయిలకొండ,అంకిళ్ల వాగుల నుండి ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం ప్రారంభమైంది.దీంతో సోమవారం సా యంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 25.6 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 6.9 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

నేడు కోయిల్‌సాగర్ సాగునీటి విడుదల

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు మంగళవారం సాగునీటిని విడుదల చేయనున్నారు.ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు ఈ సాగునీటిని విడుదల చే స్తారు.ఆ రోజు కోయిల్‌సాగర్ ప్రాజెక్టు వద్ద ఉదయం 10 గంటలకు జరుగు ఈ కార్యక్రమానికి దేవరకద్ర,నారాయ ణపేట ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,రాజేందర్‌రెడ్డిలు హాజరవుతున్నారు.కావున ఈ కార్యక్రమానికి ఆయకట్టు రైతులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మండల రైతు సమన్వయ కమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, సంబందిత శాఖల అధికారులు అధికసంఖ్యలో హాజరుకా వాలని యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ కోరారు.

నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా..!

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ మండలం వెల్గొండ గ్రామానికి చెందిన వెంకటేష్ ఇటీవల షాద్ నగర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు బీఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోవడంతో పార్టీ తరుపున కుటుంబానికి మంజూరైన రూ.2లక్షల చెక్కును మృతుడి భార్యకు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి ప్రాణమని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా నన్నారు. పార్టీల మనుగడ పార్టీ కార్యకర్తల మీద ఆధారపడి ఉం టుందని, ఈ విషయం తెలిసిన సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు మిగతా ఏ పార్టీలకు లేని విధంగా సదుపాయం కల్పించారన్నా రు. వారి ప్రీమియంను కూడా పార్టీ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్ల ప్పుడు అండగా నిలుస్తుందన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రీయాశీలకమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఎల్లప్పు డు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు ఉన్నారు.

ప్రమాద భీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నేటినుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ చికిత్స శిబిరాలు..

భూత్పూర్,జులై 31 ప్రభాతవార్త : భూత్పూర్ మండలంలో ఈనెల ఒకటో తేదీ నుంచి 29వ తేదీ వరకు పశువులు ముఖ్యంగా ఆవులు, గేదెలలో సంభవించే గాలికుంటు వ్యాధుల నివారణకు చికిత్స శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డా. మధుసూదన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి, మూడో తేదీలలో భూత్పూర్,అన్నాసాగర్, కొత్త మొల్గరలలో, 4,8వ తేదీలలో అమిస్తాపూర్, తాటికొండ, కప్పెటలలో 9,12వ తేదీలలో పోతులమడుగు, హస్నాపూర్, వెలికిచిర్లలో, 16,18తేదీలలో తాడిపర్తి, రావులపల్లి, పాత మొల్గరలలో 19,22వ తేదీలలో కొత్తూరు, శేర్పల్లి (హెచ్), మద్దిగట్లలో, 23,24 తేదీల్లో పెద్దతండా, భగవాన్‌తండా, లంబాడికుంట తండా, కరివెనలలో, 25,26వ తేదీలలో చౌలతండా, భట్టుపల్లి, కరివెన తండాలలో, 28,29వ తేదీలలో శేర్పల్లి (బి), గోప్లాపూర్‌తో పాటు మిగిలిపోయిన గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహించి ఆవులు, గేదెలలో గాలికుంటు నివారణకు చర్యలు చేపట్టినట్లు మండల పశువైద్యాధికారి డా. మధుసూదన్ తెలిపారు.

మండల పశు వైద్యాధికారి డా. మధుసూదన్

ఓటింగ్ యంత్రాల పనితీరుపై విస్తృత ప్రచారం..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై నాగర్‌కర్నూల్ జి ల్లాలో విస్తృతంగా ప్రచారం జరుగుచున్నది. రాష్ట్ర ఎన్నికల కమి షన్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఈ.వి. యం.లపై ప్రతి గ్రామము, ప్రతి వార్డులో ప్రజలకు అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనుగుణంగా నియోజకవర్గాల్లో ప్రత్యేక వాహనాలు ఏర్పా టు చేసి అందులో ఈ.వి.యం అమర్చి ప్రజల వద్దకే వెళ్లి ఓటు ఏ విధంగా వేయాలి, ఈ.వి.యం. పనితీరు, అనుమానాలు ని వృత్తి చేస్తున్నారు. 4 నియోజకవర్గాల్లో ప్రత్యేక మొబైల్ వాహ నం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా జిల్లా ప మీకృత కార్యాలయాల సముదాయం, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐడీఓటీసీలో ఒక అవగాహన కేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుంచి ప్రజావాణికి వచ్చి న ఫిర్యాదు దారులు, ప్రజలు ఐడీఓసీలో ఏర్పాటు చేసిన అవగా హన కేంద్రంలో ఈ.వి.యం ద్వారా ప్రయోగ నమూనా ఓటు వేసి తన ఓటు తాను వేసిన గుర్తుకే పడుతుందని నిర్ధారణ చేసు కుంటున్నారు. ఈ.వి.యంపై అవగాహన కేంద్రం ఏర్పాటు చేయ డం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ.వి.యంల పనితీరుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి..

కార్మికులు చేసే పనిని ఎమ్మెల్యే చేయగలడా? లేక ముఖ్యమంత్రి చేయగలడా?

బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి బొదిగెలి శ్రీనివాస్

నారాయణపేట ప్రతినిధి,జులై 31 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ నారా యణపేట నియోజకవ్గ ఇంఛార్జి బొదిగెలి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మరికల్ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతనెల రోజులుగా పంచాయతీ కార్మికులు తన న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం స్పందించిన పాపన పోలేద న్నారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోడిపి చేస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. మనుషులు చేయలేని పను లను కూడా పేద, బలహీన వర్గాల కార్మికులు చేస్తున్నారని, ఇలాం టి శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులను పర్మినెంట్ ఎందుకు చేయడం లేదో కెసిఆర్ సమాధానం చెప్పాలన్నారు. ఇలాంటి పను లను ముఖ్యమంత్రి కెసిఆర్, తన ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా చేయగలరా? అని ప్రశ్నించారు. తక్షణమే కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, బీఎస్పీ నాయకులు అశోక్, రమేష్, సతీష్, శేఖర్,పంచాయతీ కార్మికులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీలకు మద్దతుగా సిఐటియు..

మద్దూరు,జులై 31 ప్రభాతవార్త : గతకొన్ని రోజులుగా వీరోచితంగా పోరాటం చేస్తున్న మద్దూరు అంగన్‌వాడీలకు మద్దతుగా నిలు ద్దామని సిఐటియు జిల్లా నాయకురాలు బాల్‌రామ్, గోవిందరాజు మద్దూరు మక్తల్ ప్రాజెక్టు అంగన్‌వాడీలను కోరారు. సోమవారం మక్తల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ముందు నిరసన తెలియజేసి వినతి ఎ త్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జులై 10న నారాయణపేట జిల్లా శిశు సంక్షేమ అధికారి వేణుగోపాల్ ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆగస్టు నెల మూడవ తేదీన జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పూను కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, అంగన్ వాడి యూనియన్ మక్తల్ ప్రాజెక్టు నాయకులు మంజుల, గిరిజ, సుకన్య, విజయలక్ష్మి, రాధిక, మల్లమ్మ, సురేఖ, వాణిశ్రీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా మాట్లాడుతున్న బలరాం గోవిందరాజ్

బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త:బిజినపల్లి మండలం వెల్గొండ గ్రామానికి చెందిన పి.కిరణ్‌కుమార్‌రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కిరణ్‌కుమార్‌రెడ్డి వైద్య చికిత్స నిమిత్తం రూ.7లక్షలు కావడంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని సంప్రదించడంతో రూ.4లక్షల సీఎం సహాయ నిధి చెక్కును మంజూరూ చేయించి సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. అదే విధంగా నంది వడ్డెమాన్ గ్రామానికి చెందిన సుగుణకు అనారోగ్యంతో బాధపడుతున్నది. వైద్య ఆరోగ్యం కోసం రూ.65వేల ఎల్ఓసీ చెక్కును ఎమ్మెల్యే అందించారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీ చైర్‌పర్సన్ సరిత

గద్వాల ప్రతినిధి,జులై 31 ప్రభాతవార్త : గట్టు మండల కేంద్రానికి చెం దిన మహేంద్ర అనే యువకుడు పని నిమి త్తం ప్రమాదవశాత్తు మృతిచెందిన విష యం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకురా లు జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య జిల్లా ఆసుపత్రికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జీన్గరాలలో ఘనంగా మోహర్రం కార్యాల కార్యక్రమం

దేవరకద్ర,జులై 31 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం జీన్గరాలలో సో మవారం మోహర్రం వేడుకల సందర్భంగా కార్యాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.ప్రతి ఏడాది మోహర్రం వేడుకలు ముగిసిన తరు వాత ఈ కార్యక్రమాన్ని ని ర్వహించడం ఆనవా యితీగా వస్తుంది.అం దులో భాగంగానే ఈ కార్యాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే స్థానిక బురా న్‌సాహెబ్ దర్గా హుండి లెక్కింపు కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి,దర్గా కమిటీ అధ్యక్షుడు జి.నరహరి ముదిరాజ్,యంపీటీసీ తిరుపతయ్య ముదిరాజ్,ఉపసర్పం చ్ నాగరాజు ముదిరాజ్,ఉపాధ్యక్షుడు యుగేంధర్‌గౌడ్,భాస్కర్‌గౌడ్, నర్సింహారెడ్డిలతో పాటు గ్రామపెద్దలు,యువకులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేత...

వెల్దండ,జులై 31 ప్రభాతవార్త:మండల పరిధిలోని నారాయణపూర్ గ్రా మంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన రిటైర్డు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నేరవెట్ల చంద్రశేఖ ర్‌రెడ్డి రూ.25వేలు, రా ఘాయిపల్లి గ్రామానికి చెందిన గోలిసర్సిరెడ్డి రూ.5,116ల, మెండె శ్రీను రూ.5,116లను గ్రామ సర్పంచ్ అంజినాయక్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మిపతితో పాటు తదితరులు ఉన్నారు.

వివాహితకు ఆర్థిక సాయం..

వెల్దండ,జూలై 31 ప్రభాతవార్త:నియోజకవర్గంలో ఆపద సమయంలో బాధితులకు కొండత అండగా ఐక్యత ఫౌండేషన్‌చైర్మన్ సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి నిలుస్తున్నారు.అల్లంతోటబావి తాండకు చెందిన ఇస్లావత్ అచల గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతూ అపెండెక్స్ ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అచలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్‌సభ్యుల ద్వారా సోమవారం బాధితురాలికి అం దించారు.ఈకార్యక్రమంలో రాజు, రమేష్, జైపాల్, లక్ష్మణ్, నర్సింగ్, రమేష్‌నాయక్, కొండలుయాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి, జులై 31 ప్రభాతవార్త : ఆదివారం సాయంత్రం రూ రల్ పోలీస్ స్టేషన్ స మీపంలో జరిగిన రో డ్డు ప్రమాదంలో గ ద్వాల టౌన్ నది అగ్ర హారానికి చెందిన యు వకుడు ఆంజనేయులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుఎ త్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ స భ్యులను పరామర్శించారు. అదేవిధంగా గట్టు మండలం కేంద్రానికి చెం దిన యువకుడు వీరేష్ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎ మ్మెల్యే జిల్లా ఆసుపత్రిలో కుటుంబసభ్యులను పరామర్శించారు.

పశువైద్య ఆధ్వర్యంలో నివారణ టీకాలు..

వెల్దండ,జూలై31 ప్రభాతవార్త:మండలంలోని పశుపోషణ రైతులు గాలి కుంటు, ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని కొట్ర గ్రామ సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వర్‌రావు, పశువైద్యులు శ్యాం సుందర్‌లు తెలిపారు. కొట్ర గ్రామ పంచాయతీ పరిధిలోని బుడ్డొనిపల్లిలో గాలికుంటు నివారణ, ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేయించారు. పశుపోషణ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, పశువైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రకృతి ప్రేమికుడు.. సేవా తత్పరుడు

విశాలమైన వాతావరణంలో ఉప్పునుంతల పోలీస్ స్టేషన్

పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న మొక్కలను కత్తిరిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజీ

ఉప్పునుంతల,జులై 31 ప్రభాతవార్త: సాధారణంగా పోలీసులంటే గన్‌పట్టి శాంతి భద్రతలను కాపాడటం అనే భావన అందరిలో ఉంటుంది. కానీ మం డల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజీ మాత్రం శాంతి భద్రతలతోపాటు మనం అందరికన్నా భిన్నంగా ఆలోచించే వ్యక్తి. అతని వృత్తి పోలీస్. ప్రవృత్తి మాత్రం ప్రకృతిని ప్రేమించడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడ తారు.మనం ముందు క్రమశిక్షణతో అంద రితో అన్యో న్యంగా మెలగాలనే భావనతో ముందుకెళ్తారు. ఒకవైపు వృత్తి ధర్మాన్ని పాటి స్తూ, మరోవైపు నైపుణ్యతను ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్ ఆవరణలో అందమైన పూల మొక్కలు, ప్రకృతి వనంలో ఉన్న చెట్లకు గ్రీన్ గార్డెన్ ఏర్పాటు చేసి కలర్ వేశారు. ప్రకృతివనం, పోలీస్ స్టేషన్ ఆవర ణలో ఉన్న ప్రహరీ చుట్టు తన సొంత ఖర్చుతో కలర్ స్వయాన వేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వాతావరణాన్ని ఎంతో ఆహ్లాదకరంగా (రూపొందించు టకు కృషి చేశారుతీర్చిదిద్దారు.అందమైన రంగులతో స్టేషన్ ఆవరణాన్ని శోభాయమానంగా రూపొందించారు. కేసుల నిమిత్తం స్టేషన్‌కు వచ్చే బాధి తులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదదీరుతున్నారు. మానసిక ప్రశాంత తను ఇచ్చే విధంగా చెట్లను పెంచి, వాటి సంరక్షణకు చర్యలు చేప ట్టిన వెంకోజీని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. ప్రకృతిని కాపాడటమే కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో వెంకోజీ పాలు పంచుకుం టున్నారు. ఇటీవలే పోలీస్ శాఖ ఉత్తమ సేవారత్న అవార్డుతో సత్కరించింది. కులమతా లకు అన్ని ఉత్సవాలు,పండగలలో పాల్గొని ప్రజల మధ్యశాంతి స్థాపనకు కృషిచేస్తున్నారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని ఎప్పటికప్పుడు అప్‌డేట్‌అవుతూఅటుపోలీస్‌గాఇటు నేచర్‌లవర్‌గా ముందుకు సాగుతున్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన తోటి ఉద్యోగులు

తహసీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కృష్ణ,జులై 31 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కృష్ణ మండల తహసిల్దార్ వై.పిరమేష్ డిప్యూటి కలెక్టర్‌గా ప్రమోషననవచ్చిన సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం క్రిష్ణలో తోటి ఉద్యోగులు రాజకీయ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంకాఉన్నత స్థాయి కి తహసిల్దార్ ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఎక్కడికి వెళ్లినా కృష్ణ మండ లాన్ని మరువకుండా ఉండాలని అవసరం వచ్చినప్పుడు ఆదుకునే విధంగా ఉండాలని పలువురు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ బి. సురేష్,సీనియర్ నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి,మండల గిర్దావరి అమర్నా థ్,కార్యాలయ సిబ్బంది, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, ఆయా గ్రామ సర్పంచ్‌లు, విఆర్ఎలు పాల్గొన్నారు.

మైనార్టీ సోదరులకు ఆర్థిక సాయం

మైనార్టీ సోదరులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఆర్ఎస్ నేత రవిందర్‌రావు

ఉప్పునుంతల,జులై 31 ప్రభాతవార్త: మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు రూ. 10 వేలు మజీద్ కమిటికి అందజేశారు. గ్రామంలో ప్రతి సంవత్సరం మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహరం పండగ సందర్భంగా అయ్యే ఖర్చులకుగాను ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ సర్పంచ్‌గా కొత్త శిరీష రవిందరరావు గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం మొహరం వేడుకలకు ఆర్థిక సహాయం అందజేస్తూ తమ అభివృద్ధికి తోడ్పాటును అంది స్తుండడంతో మజీద్ కమిటి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావును శాలువాలతో ఘనంగా సన్మానించారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు ఎర్రశేఖర్ మద్దతు

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఎర్రశేఖర్

బాలానగర్,జులై 31 ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్ల కోసం 26 రోజులుగా పంచాయతీ కార్మికుల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రశేఖర్ మద్దతు ప్రకటించారు. సోమవారం ఈ మేర కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. తిరుపతి, హరిసింగ్ నాయక్ తదితర నాయకులతో కలిసి కార్మికులు సమ్మె వద్దకు చేరుకుని వారికి సంఘీ భావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం, వారి సమస్యల గురించి పట్టించుకోక పోవడం చాలాఅన్యాయమని ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. గ్రామ పంచా యతీ కార్మికులు వారి న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే ప్రభు త్వం వారిసమస్యలను పట్టించుకోవడంలేదన్నారు.కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరి ష్కారమయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

బుచ్చయ్యగౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిడ్జిల్,జులై 31 ప్రభాతవార్త: మండలంలోని వేముల గ్రామా నికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమ నాయకుడు మాల బుచ్చయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా.లక్ష్మా రెడ్డి బుచ్చయ్యగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బుచ్చయ్యగౌడ్ మృతదేహానికి నివాళులర్పించారు. తెలంగాణవాదంలేని సమయంలో ఎంపిటిసిగా ఎనలేని కృషి చేశారని అటువంటి వ్యక్తి నేడు లేకపోవడం పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం వేములలో కూలిపో యిన ఇండ్లను పరిశీలించి కటికె శేఖర్ ఇల్లు వర్షానికి కూలిపోగా ఇంటిని పరిశీలించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. శేఖర్‌కు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పీ ఛైర్మన్ యాద య్య,ఎంపిపి వరిగెల సుదర్శన్,జడ్పిటిసి శశిరేఖ బాలు,పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ ఛైర్మన్ జంగారెడ్డి, జిల్లా నాయకుడు బాల్‌రెడ్డి, యాదగిరి నాయక్, జగన్‌గౌడ్, మంద భీమరాజు, బంగారు నరేష్, నారాయణరెడ్డి, చెన్నయ్య,శివప్రసాద్,సుకుమార్,వీరారెడ్డి, బాలయ్య, ఆంజనేయులు, బిక్ష పతి, సురేష్, జగన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు పల్లెలే పట్టుగొమ్మలు

- గ్రామాభివృద్ధే ప్రత్యేక లక్ష్యం: ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

గ్రామ పంచాయతీ అభివృద్ధికి భూమి పూజ చేస్తున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు, జులై31 ప్రభాతవార్త: మారుమూల గ్రామాలను అభివృద్ధి పరిచి పట్టణాలకు పల్లెలే పటు గొమ్మలనే విధంగా అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. సోమవారం వంగూ రు మండల పరిధిలోని ఉల్లంపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణాన్ని చేపట్టేందుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అంత ర్గత రహదారులు లేకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, రూ.10లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజక వర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పర్చడమే ఏకైక లక్ష్యమని ఆయన సూచించారు. ఇప్పటికే వంగూరు మండలాన్ని అభివృద్ధి దశలో నడిపి స్తున్నామని, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అభివృద్ధి పరుస్తుంద న్నారు. నూతనంగా బీసీ బందు పథకాన్ని తీసుకొచ్చి కుల వృత్తులను ప్రోత్సహించేందుకు కేసీఆర్ కంకణబద్ధులై ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వంగూరు మండలాన్ని మరింత అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్, సర్పంచ్ బక్కయ్య, నాయకులు సలేశ్వరం, తిరుపతి తదితరులు ఉన్నారు.

పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, జూలై 31 ప్రభాతవార్త: పేదలకు వరప్రధాయిని సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. పేద ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసానిస్తుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన అలి వేలుకు రూ.60వేలు, శ్రీశైలంకు రూ.32వేలు, తర్నికల్ గ్రామానికి చెంది న భాగ్యమ్మకు రూ.32వేలు,తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామా నికి చెందిన ప్రశాంతికి రూ.3లక్షలు, సాయిబాబాకు రూ.1.25 లక్షలు, మల్లయ్యకు రూ.1.25లక్షలు, కొరింతకుంట తాండ సరోజకు రూ.14, 500ల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ వల్లఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరు పేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణా లతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు.కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

సినిమా పేరుతో నిలువు దోపిడీ?

- ఏసీ ఉండదు.. మూత్రశాలలు కంపు కంపు!
- సాధారణ టికెట్లు విక్రయించిన వైనం
- థియేటర్ల దోపిడీపై స్పందించిన అధికారులు

అధిక ధరలకు విక్రయిస్తున్న సినిమా టికెట్

వనపర్తి టౌన్,జూలై31,ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని సినిమా థియే టర్లు సినిమాల పేరుతో పేద ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారు. వినో దం కోసం వచ్చే సినిమా ప్రేక్షకులకు సౌకర్యాలు కల్పించకపోగా అధిక ధరలకు టికెట్లను విక్రయిస్తున్నారు. కేవలం సాధారణ టికెట్లు అమ్మ కుండా ఎక్కువ ధరకు టికెట్లను అమ్ముతున్నారు. మరికొన్ని సార్లు సాధా రణ టికెట్లపై అధిక ధరల స్టాంప్ ముద్రించి విక్రయిస్తున్నారు.సినిమా థియేటర్లలో మూత్రశాలల్లో నీటి సరఫరా లేకపోవడంతో కంపు కంపుగా దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. ఇక ఏసీ విషయానికి వస్తే ఏ ఒక్క నిమిషం కూడా ఏసీ వదలడం లేదు.మూడు సంవత్సరాలలోపు చిన్నారులకు టికె ట్లు తీసుకోవద్దని నిబంధన ఉన్నప్పటికీ అవి ఏవీ పట్టించుకోకుండా నిర్దాక్షి ణంగా చిన్నారులకు సైతం టికెట్లు విక్రయిస్తున్నారు. థియేటర్లలో తిను బండారాల ధరలను అమాంతం పెంచి విక్రయించడంపై సినిమా ప్రేక్షకుల ను అటు సినిమా టికెట్ల విషయంలో, ఇటు తినుబండారాల విషయంలో నిలువు దోపిడి చేస్తున్నారు. సినిమా థియేటర్లపై పర్యవేక్షణ చేయాల్సిన రెవెన్యూ అధికారులు థియేటర్ల వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడంతో సినిమా థియేటర్ల యజమానుల ఆగడాలకు అంతు లేకుండా పోతుంది. రెవెన్యూ అధికారులుమామూలుగా తీసుకోవడం వల్లే సినిమా థియేటర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

కొత్త ఓటరు నమోదు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- సరైన ప్రకటన ప్రజలకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలి : అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్

తహసీల్దార్ రాజేందర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

వనపర్తి టౌన్,జూలై31,ప్రభాతవార్త: కొత్త ఓటరు నమోదు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, 18 సం.లు దాటిన యువతీ యువ కులు ఇంకా పదివేల మంది ఉన్నారని, సరైన ప్రకటన ప్రజలకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ అన్నారు. సోమవారం తహసీల్దార్ రాజేందర్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ... 18 సం.లు నిండిన ఇంకా పదివేల మంది యువకులు ఓటరు నమోదు చేసుకోలేదని, డిగ్రీ ఇంజనీరింగ్ చేస్తున్న విద్యార్థులు టైం లేక సరైన సమాచారం లేక ఓటరు నమోదు చేసుకోలేదని వచ్చే ఎన్నికల్లో ప్రతి 18 సం.లు దాటిన యువకులు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అక్టోబర్ 30, 2023 వరకు 18 సం.లు నిండిన ప్రతి యువతీ యువకులకు ఆగస్టు 31 వరకు ఓటరు నమోదు ప్రక్రియ బీఎల్ వోల ద్వారా, ఆన్‌లైన్ ద్వారా, ఎమ్మార్వో ఆఫీస్ ద్వారా చేసుకోవడానికి అవకాశం ఉందని, అలాగే మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడుజానంపేట రాముడు,మాజీ కౌన్సిలర్ గంధం కొండన్న, గంధం సుమన్, రమేష్, సుదర్శన్ రెడ్డి, బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

అమరచింతలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రిస్టియన్లు

అమరచింత,జూలై31,ప్రభాతవార్త: మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై క్రిస్టి యన్లపై జరుగుతున్న దాడులకు నిరసనగా సోమవారం అమరచింత మండల కేంద్రంలో ఎంబి చర్చి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పాత బస్టాం డ్‌లో ఏర్పాటు చేసిన నిరసన ర్యాలీని ఉద్దేశించి ఎంబి చర్చి పాస్టర్ హ్యాపీ పాల్ మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించడం సభ్య సమాజానికి అవమానకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే క్రిస్టియన్లపై దాడులు చేసి హత్యలు చేస్తున్నారని మణిపూర్ రాష్ట్రంలో అల్లర్లు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆయ న అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెల కొల్పాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో శాంతి భద్ర తలకై అందరం కలిసిమెలిసి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దిన్ కుమార్,ఎస్పీ రత్నం,విజయ్, శ్యాంసుందర్,శ్రీను,ప్రేమ్‌కుమార్, అశోక్, వీరితో పాటు ఆయా గ్రామాలకు చెందిన చర్చి పాస్లర్లు పాల్గొన్నారు.

పాలమూరుకు తరలిన బీజేపీ శ్రేణులు

అమరచింత,జూలై31,ప్రభాతవార్త: ప్రజాసమస్యలు పరిష్కరించడంలో టీఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లకు సోమవారం పాలమూరు జిల్లా కేంద్రంలో బీజేపీ బూత్ కమిటీల ఇంచా ర్జీల సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి హాజరవుతున్న సందర్భంగా అమరచింత మండలంలోని బీజేపీ కార్యకర్తలు భారీగాతరలివెళ్లారు. బీజేపీ జిల్లాఉపాధ్యక్షులు నరాల నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, గొల్ల శ్రీనివాసులు, హమాలి రవి, రిక్షా శ్రీను,యోబు, టైలర్ నరసింహులు,అనిల్ కుమార్ పాల్గొన్నారు.

నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి

- నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది

పీపనగండ్ల,జూలై31,ప్రభాతవార్త: రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతు నేడు ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది మండల పధ్రాన కార్యదర్శి రామ కృష్ణలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ... దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకుని వస్తుందని ప్రభుత్వ విద్యను నష్టం చేసి ప్రైవేటు కార్పోరేట్ సెక్టార్ లాభం చేసే చర్యలను తీసుకుని వస్తుందని దీనిలో భాగంగా ప్రాథమిక విద్యారంగంలో డ్రాపౌట్ పెంచేలా మళ్లీ వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ తీసుకుని వచ్చే విధా నాన్ని తీసుకువస్తుందని, పరిశోధన, ఫెలోషిప్‌లు లేకుండా విదేశీ యూనివర్సిటీలే ఈ దేశంలోకి స్వేచ్ఛగా వచ్చే విధానాలు, ఈ నూతన విద్యా విధానం పేరుతో అమలు చేయాలని చూస్తున్నారు. యూజీసీ రద్దు చేసి ప్రైవేటు, ప్రభుత్వ వ్యక్తు లు భాగస్వామ్యంతో గవర్నింగ్ బాడీని తేవడం అంటేనే విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేయడమేనని, ఆర్ఎస్ఎస్ ఎజెండా విద్యా రంగంలో అమలు చేసే విద్యా విధానం నూతన విద్యా విధానం అందుకే పాఠ్యాంశాలలో ఏకపక్షంగా మార్పులు తెచ్చి, జాతీయ ఉద్యమ వీరుల చరిత్రలు మార్చడం, డార్విన్ సిద్ధాంతం శాస్త్రీయ విద్యా విధానాలు మార్చే టట్టుగా చేస్తున్నారు. మూఢనమ్మకాలను ప్రోత్సహించే విధంగా విద్యా విధానాన్ని మారుస్తున్నారని తెలియ జేశారు.ఈ రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్ ఇవ్వడం లేదు.మోడీ వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు బకాయి లు విడుదల చేయ లేదు.ఈ అన్ని అంశాలను నిరసనగా ఎస్ఎఫ్ఐ నేడుఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు,మేధావులు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు.

శివను అభినందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

శివకుమార్‌ను అభినందిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 31 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణానికి చెందిన యువకుడు శివకుమార్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి హైదరాబాద్‌లోని బంజా రాహిల్స్‌లో మినిస్టర్స్ క్వార్టర్స్‌లో అభినందించారు. శివ అగ్రి క్లినిక్ యూట్యూబ్ చానల్ ఏర్పాటు చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులు సాగు చేస్తున్న వివిధ పంటల సాగు వివరాలు, అలాగే కొత్త సాగు విధ నాలు, వ్యవసాయ యంత్రాలపై వీడియోలు చేసి అవగాహన కల్పిస్తున్నా రు. యువత వ్యవసాయంలోకి రావాలని శివకుమార్ మంత్రికి వివరించా రు. శివకుమార్ చేస్తున్న కృషికి వ్యవసాయ శాఖ మంత్రి అభినందించా రు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా రైతు జైపాల్ సాగు చేస్తున్న అవ కాడో పంట సాగు వివరాలు వీడియో చేసి మన వాతావరణంకు సాగు కానీ పంటను సాగు చేసిన ఉపయోగకరమైన సమాచారం శివకుమార్ అందిం చారనిరంగారెడ్డి జిల్లాఉద్యానవన అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారిణి సునంద, ఆదర్శ రైతులు జైపాల్, అదిప్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ఆల సమక్షంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు

ఎమ్మెల్యే ఆల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు

భూత్పూర్,జులై 31 ప్రభాతవార్త: దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి సమక్షంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో సిసికుంట మండలానికి చెందిన దాదాపు 50 మంది కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాండ్ల రాజు, వడ్డెరవి, మాండ్ల రమేష్,రాజేష్, పోషన్న, వెంకటన్న, సిద్ధన్న, వెంకటేష్‌తో పాటు మరో 50 మంది బిఆర్ ఎస్‌లో చేరారు.రాష్ట్రంలో సీఎం కెసిఆర్‌చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకా లుతమను బిఆర్ఎస్‌వైపు ఆకర్షించినట్లుపార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

ఖిల్లాలో పందులు అరికట్టేందుకు ఏకగ్రీవ తీర్మానం

ఏర్పాటు చేసిన గ్రామసభ

ఖిల్లాఘణపురం,జూలై31,ప్రభాతవార్త: మండల కేంద్రంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను అరికట్టేందుకు సోమవారం గ్రామ సచి వాలయంలో స్థానిక సర్పంచ్ వెంకటరమణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలో పందుల బెడద అధికంగా అవుతున్నాయి. ప్రజలకే కాకుండా వ్యవసాయ పొలాల్లో సైతం పందులు ఆవాసం చేసుకుంటున్నాయి. గ్రామ ప్రజలకు ప్రధాన సమ స్యగా మారింది.కావునా గ్రామ సభ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి గ్రామంలో పందులను తొలగించాలని గ్రామ ప్రజలుప్రజాప్రతినిధులు వివిధ రాజకీ య పార్టీల నాయకులు, గ్రామ రైతులు, పెద్దలు, యువత అందరూ పాల్గొని ప్రజల చిన్న పిల్లల, రైతుల జీవనానికి ప్రమాదరకంగా పరిణ మించిన పందుల సంచారాన్ని నిర్మూలన చేయాలని ఏకగ్రీవంగా ఏక సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది. త్వరలో గ్రామంలో ఉన్న అన్ని పందులనుతొలగిస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవితేజ, ఎంపీటీసీ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ మునగాల,వార్డు సభ్యులు చెన్నయ్య, బాబు, లింగ స్వామి, చెన్నయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు పింఛన్ల పంపిణీ

పింఛన్లు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి

అడ్డాకుల,జూలై31,ప్రభాతవార్త: అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెన్షన్లు రాని నిరుపేదలకు నేనున్నానంటూ అడ్డా కుల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి వారి కుటుంబాలను ఆదుకుంటూ ప్రభు త్వం ద్వారా పెన్షన్ వచ్చే వరకు తన సొంత డబ్బులతో ప్రతి నెల అంద జేస్తున్నారు.అందులో భాగంగా సోమవారం బైండ్ల కొండమ్మ హరిజను కృష్ణయ్య, తమ్మలి కృష్ణమ్మకు పింఛన్ డబ్బులు అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కావాలి కృష్ణయ్

బాధితులకు న్యాయం చేసే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

● టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

బాలానగర్,జులై 31 ప్రభాతవార్త: బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి సమీపంలోని రీకావ్యాలి వెంచర్ నిర్వాహకులు పలువురు రైతులకు చెందిన భూములను కబ్జాలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, పేదల భూములను కబ్జాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ సహించలేదని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారిపక్షాన పోరాటం చేస్తుందని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్ స్పష్టం చేశారు. సోమవారం ఈ మేరకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తిరుపతి, పార్టీ నాయకులు, బాధిత రైతులతో కలిసి వెంచర్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత రైతన్నలు గత 50 ఏళ్లకు పైగా తమ భూమిని సాగు చేసుకుంటున్నారని రైతులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూమితో పాటు వెంచర్ భూమిలోకూడా రైతులు పంటలు సాగు చేశారని, అందుకే రైతులపొలాలను కబ్జాలు చేసేప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పేద కుటుంబాలకు చెందిన రైతన్నలు 10 గుంటలు 20 గుంటలు ఒక ఎకరా ఎకరంన్నర కొద్దిపాటి భూమి కలిగి ఉన్నారని, వారిని ఇబ్బందులకు గురి చేసి బ్లాక్‌మెయిలింగ్ చేస్తే కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి బాధిత రైతులతో కలిసి వెళ్లారు.ఈ సందర్భంగా ఇదే సమస్యను తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన పై అధికారుల సూచనల మేరకు రీసర్వ్ చేయించడం జరుగుతుందని బాధిత రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపడతామని తెలిపారు.ఇదివరకే పలుమార్లు సమస్యను అధికారులకు విన్నవించినా అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధిత రైతన్నలు ఆవేదన చెందారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు స్పందిస్తూ జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో తిరిగి రీ సర్వేచేస్తామని వెంచర్ నిర్వాహకులకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. బాధితులకు న్యాయం జరగకపోతే తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హెచ్చరించారు.

అచ్చంపేట కమలంలో కల్లోలం..!

మొదటి పేజీ తరువాయి భాగం.. తప్ప పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి పోవడం దేవని సతీష్ మాదిగకు ఒంట పట్టడం లేదని చెప్పవచ్చు. కొంత మంది కార్యకర్తలతో మమేకమై కార్యక్రమాలను నిర్వహిస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలో కార్యకర్తలను సమకూర్చుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయడం కుదురడం లేదు.ఎవరొచ్చిన అచ్చంపేట నియోజకవర్గంలో మాత్రం బీజేపీ పార్టీలో పనిచేసిన పాత కార్యకర్తలను, సమకూర్చకపోగా కొత్త క్యాడర్‌ను తయా రు చేయలేకపోతున్నారు. ఇలా అయితే సమావేశాలతోనే సరిపోతుంది తప్ప పార్టీ బలోపేతం కోసం రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు దేవుడెరుగు కానీ కనీసం డిపాజిట్ అయిన దక్కించుకుంటారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నూతన డీఎస్పీని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

ఇటిక్యాల,జులై 31 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన డీఎస్పీగా వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మండల పరిధిలోని యాక్తాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుదాసు, లింగరాజు, రవి, డా.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొని శాలువా పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

అనారోగ్యంతో ఉపాధి హామీ ఎపిఓ మృతి

ఉట్కూర్,జులై 31ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఈజిఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అడిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎల్లయ్య మృతి చెందాడు. ఆయన కొద్దికాలంగా అనారోగ్య సమస్యలు ఉండడం వల్ల దీర్ఘకాలంగా సెలవులో ఉన్నాడు. ఆరోగ్యం విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు.ఆయన అకాలమరణానికి చింతిస్తున్నట్లుఎంపిడిఓ కాలప్ప, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తోటి ఉద్యోగులు తెలియజేశారు.

ఆటో బోల్తాపడి ఏడుగురికి తీవ్ర గాయాలు

లింగాల,జులై 31 ప్రభాతవార్త: ఆటో బోల్తా పడి ఏడుగురికి తీవ్ర గాయాలైన సంఘటన లింగాల మండల పరిధిలోని మల్లోనిచెరువు తండా గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఆటో లింగాల మండల కేంద్రం నుంచి అప్పాయిపల్లి గ్రామం మీదుగా శ్రీరంగాపూర్ గ్రామానికి వెళుతుండగా అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. గమనించిన స్థానికులు ప్రైవేట్ వాహనంలో లింగాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో జానయ్యఅనే వ్యక్తి తలకు బలమైన గాయం కావడంతో జానయ్యతో పాటు మిగతా వారిని కూడా నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

నూతన మసీదు నిర్మాణానికి విరాళం

లింగాల,జులై 31 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బంజారా వీధిలో మసీదు శిథిలావస్థకు చేరడంతో నూతన మసీదు నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు విరాళం అందజేసినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు. సోమవారం బంజారా వీధిలోని పాతపీర్ల మసీదు వద్ద జాతర వేడుకలలో పాల్గొని నూతన మసీదు నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందజేశారు. అనంతరం దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో వ్యవసాయ కూలీ మృతి

అయిజ,జులై 31 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు (28) అనే వ్యవసాయ కూలీ విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో వ్యవసాయ పనులకు కూలీకి వెళ్లాడు. ఎద్దులతో పొలంలో పనులు చేస్తుండగా తెగిపడిన విద్యుత్ సర్వీస్ వైరు ఎద్దు కాలికి చుట్టుకుని నాగిలికి తగిలింది. నాగరాజుకు షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు,కుమారుడు ఉన్నారు. రోజువారి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న పెద్దదిక్కు కోల్పోవడంతో ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మణిపూర్‌లో క్రిస్టియన్లపై దాడులు ఆపాలి

వనపర్తి టౌన్,జులై31,ప్రభాతవార్త: మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని తక్షణమే నిలిపివేయాలని నేషనల్ క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు రోనాల్డ్ జాన్, రాష్ట్ర అధ్యక్షులు మార్టిన్ లూథర్ అన్నారు. సోమవారం నేషనల్ క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని జమ్మి చెట్టు నుండి ఆర్డీవో కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మణిపూర్‌లో క్రిస్టియన్లపై జరుగుతున్న అత్యాచారాలను చర్చిలపై దాడులను చర్చిలు కూల్చివేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. భారతదేశాన్ని భరతమాతగా పిలుచుకునే ఈ రోజుల్లో ఒక మహిళపై అత్యాచారం చేసి నగ్నంగా ఊరేగించడం భారతదేశం తలవంచుకునే విధంగా ఉందని వాపోయారు. దాడులను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతూ ఆర్డీవో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీ ఓలివ చర్చి చైర్మన్ పిడి సుకన్య, కల్వరి టౌన్ చర్చి పాస్టర్ స్టీవెన్ ప్రకాష్, జిల్లా క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు ఐజాక్, ఏసన్న, మరియప్ప, అమృత్‌సాగర్, గంధం ప్రసాద్, ప్రభాకర్, ఇందిరమ్మ, పిడి విజయ్ కుమార్, పీడీ జయానందం , క్లారా, కనికరమ్మ, పలు పట్టణ సంఘాల క్రైస్తవులు పాస్టర్లు పాల్గొన్నారు.

కళ్లుండి చూడలేని కబోదా.. మాజీ మంత్రి?!

- వనపర్తికి మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చింది నిజం కాదా?
- రోడ్ల అభివృద్ధి జరగడం లేదా?
- నాలుగుసార్లు వనపర్తికి ఎమ్మెల్యేగా ఎన్నికై ఏం చేశావో ప్రజలకు చెప్పాలి
- ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్,జూలై31,ప్రభాతవార్త: నిత్యం అధికార పార్టీకై అసత్య ఆరోపణలు చేస్తు వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధిని కళ్లుండి చూడలేని కబోదా? మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి అని బీఆర్ఎస్ వనపర్తి ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్‌తో కలిసి వారు సోమవారం మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో వనపర్తిలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని వనపర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్,ఫిషరిష్ కళాశాలలను మంజూరు చేయించిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డికి దక్కిందని వారు గుర్తు చేశారు. అభివృద్ధి చేయడంలో విఫలమైన మాజీ మంత్రి చిన్నారెడ్డి ప్రజల దృష్టిని మళ్లించేందుకు అధికార

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రమోద్ కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీధర్

బీఆర్ఎస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని , నాలుగేళ్లుగా నిద్ర పోయిన ఆయన ఎన్నికల సమయంలో వచ్చి హడావిడి చేయడం తప్పా వనపర్తి నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమీ లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లకాలం నటనలతో ప్రజలను మభ్యపెట్టలేరని, వనపర్తి ప్రజలు ఎంతో చైతన్యవంతులనే విషయాన్ని మాజీ మంత్రి గమనించాలని వారు గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు పైగా సాగు నీరు రావడం రోడ్ల విస్తరణ జరగడం అబద్ధమా ? అని వారు ప్రశ్నించారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రతి పల్లెలో గత 9 ఏళ్లుగా బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులే దర్శనమిస్తున్నాయని, అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ మంత్రి చిన్నారెడ్డి అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, తమ నాయకుడు వందేళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేస్తున్నారని, ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా ముందుకు సాగి ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికలప్పుడే తాము రాజకీయాలు మాట్లాడుతామని ఎన్నికల తరువాత అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలన్నది తమ పార్టీ అధినేత కేసీఆర్,మంత్రి నిరంజన్‌రెడ్డి సూచించారని అదే సిద్ధాంతంతో ముందుకు వెళ్తామని వారు పేర్కొన్నారు. అంతకుముందు ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ కుమార్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ సమన్వయకర్త అరుణ్ ప్రకాష్, సీనియర్ సమన్వయ కర్తగా ఎన్నికైనరాములు యాదవ్‌ను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విలేకరుల సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కర్తలుగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులపై సేవాభావంతో పనిచేయండి

● మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 31 ప్రభాతవార్త: సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో ప్రత్యక అవసరాలు గల విద్యార్థులకు విద్యనందించే ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీఈఓ పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సేవా భావంతో సేవలను అందించాలని వారికి తెలిపారు. నూతనంగా ఎంపికైన ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు వారికి నియామకం చెందిన మండలాలలో అన్ని గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించాలని తెలిపారు. గుర్తించిన విద్యార్థుల వివరాలను యుడైస్ ప్లస్‌లో అలాగే ఫెరోల్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి శనివారం నలుగురు విద్యార్థులను ఎంపిక చేసుకుని వారికి ఇంటి ఆధారిత విద్యను అందించవలెనని సూచించారు. ప్రతి మండల కేంద్రంలో వారానికి ఒకసారి ఫిజియోథెరపి సేవలను అందించాలన్నారు. ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు సేవనందించే ఈ విభాగంలో ఎంపిక చేసుకున్నందుకు వీరందరిని జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేసి అర్హత కలిగిన దివ్యాంగ విద్యార్థులందరికి కూడా చేతనైనంత సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. అలింకో క్యాంపు ద్వారా మన జిల్లాలో సుమారు 400ల మంది విద్యార్థులను గుర్తించి వారికి ఉపకరణాలను ఇవ్వబోతున్నామని ఇందుకు కృషి చేసిన ఐఆర్పీలందరిని అభినందించారు. తర్వాత ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్, కమ్యూనిటీ మోబిలైజేషన్ అధికారి బాలుయాదవ్,మండలం వారిగా సమీక్ష నిర్వహించారు. ఇంక్లూజివ్ రిజిస్టర్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ అందరు కూడా సమయ పాలన పాటించి విధి నిర్వహణ సరిగా నిర్వహించాలని ఎప్పుడైనా సెలవు పెట్టినట్లయితే

సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రవిందర్

సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, సీఎంఓ అనుమతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్, ఐఆర్‌పిలు పాల్గొన్నారు.

నాబార్డు నిధులతో వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక అభివృద్ధి

■ ఉమ్మడి జిల్లా నాబార్డు డిడిఎం శ్రీనివాసచారి

ఇటిక్యాల,జులై 31 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో నాబార్డు శాఖ నిధుల ద్వారా వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ ఆర్థిక అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేస్తుందని వాట ద్వారా వివిధ రంగాలు బలోపేతం అవుతాయని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాబార్డు డీడీఎం శ్రీనివాసచారి వివరించారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో కొత్తకోటకు చెందిన ఎస్పై ఆర్‌డి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కురుమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నాబార్డు డిడిఎం శ్రీనివాసచారి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, ఎంపిడిఓ రాఘవ, ఎపిఎం శోభారాణి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. ఈసందర్భంగా నాబార్డు డిడిఎం శ్రీనివాసచారి మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రం పరిధిలోని నాబార్డు రుణాల ద్వారా వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక అభివృద్ధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వీటికోసం నాబార్డు ఇచ్చిన నిధుల గురించి అంతేకాక స్వచ్ఛంద సంస్థల ఏర్పాటు కోసం కూడా ముందుకు రావాలని వివరించారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కురుమయ్య మాట్లాడుతూ నాబార్డు సహాయంతో సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నాబార్డు రుణాల ద్వారా చేపట్టే పనులపై రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లలకు స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు. అదేవిధంగా ఇటిక్యాల మండలంలో నాబార్డు ద్వారా చేపట్టే పనులపై కూడా దృష్టి పెడతామన్నారు. జడ్పీటిసి, ఎంపిడిఓలు మాట్లాడుతూ నాబార్డు శాఖ ద్వారా చేపట్టే పనులపై పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజా ప్రతినిధుల ద్వారా అవగాహన కల్పించాలని ఈ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు జయచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,మహిళా సమాఖ్యఅధ్యక్షురాలు,నాయకులు చంద్రహాస్‌రెడ్డి, సర్వారెడ్డి, యుగంధర్‌రెడ్డి, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు శివన్న, వెలుగు సిసిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాబార్డు డిడిఎం శ్రీనివాసచారి

ప్రజల కోసమే పాదయాత్ర

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కబ్జాదారుల భరతం పడతాం : టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

మాట్లాడుతున్న అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్,జులై 31 ప్రభాతవార్త: ప్రజల కోసమే పాదయాత్ర సాగిస్తున్నానని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో తండాలలో వార్డులలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని నెరవేర్చడానికి పాదయాత్ర కొనసాగిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో భూములు ప్లాట్లు కబ్జాలకు గురవుతున్నాయని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటే కబ్జాదారుల భరతం పడతామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని సింగందొడ్డి గ్రామం నుండి ప్రజాహిత పాదయాత్రను ప్రారంభించారు. సింగందొడ్డి గ్రామంతోపాటు లౌక్యతండా, తుల్జానాయక్ తండా,రాయినోనిపుట్ట తండా,గొల్లోనిపుట్ట తండా, చౌటకుంట తండ మీదుగా పాదయాత్ర నిర్మించి దోనూరు గ్రామంలో రాత్రి బస చేశారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండులక్ష రుణమాఫీతో పాటు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రూ. 500లకే సిలిండర్, గైరాన్ భూముల పట్టాలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు వివరించారు. అనంతరం గొల్లోనుకుంట తండాకు చెందిన ఉపసర్పంచ్ దస్రు నాయక్‌తో పాటు 30 మంది బిఆర్ఎస్ నాయకులు అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రబ్బాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్‌రెడ్డి, ఎంపిటిసి గౌస్,జిల్లా నాయకులు సంపత్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్,సర్పంచ్‌లు జంగయ్య, మీనాక్షి, అనిత రెడ్డి, కృష్ణయ్యగౌడ్, ఉస్మాను, హరిగౌడ్, శ్రీనునాయక్, పర్వతాలు, వెంకటేష్‌గౌడ్,సత్యంగౌడ్,అయ్యన్నగౌడ్, శ్రీధర్,ఆదాము, ప్రేమ్‌రాజ్, కృష్ణ యాదవ్, చెన్నయ్యలతో పాటు పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న అనిరుధ్‌రెడ్డి

ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

▸▸ గద్వాల జిల్లా ఎస్పీ కె.సృజన

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ సృజన

గద్వాల ప్రతినిధి,జులై 31 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సృజన ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ బాధితుల సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో ప్లాట్ల విషయంలో పక్కవారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయి.అదేవిధంగా భూ వివాదాలు, కుటుంబ వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు,భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎస్పైలను, సిఐలను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఉన్నత విద్యకై ఆర్థిక సహాయం

▸▸ ఇచ్చినమాట నిలుపుకున్న ఎమ్మెల్య ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

చిన్నచింతకుంట,జులై 31 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన దళిత విద్యార్థి రామకృష్ణ చిత్తూరు జిల్లా తిరుపతిలోని ట్రిపుల్ ఐటి సిఎస్ఈ శ్రీసిటిలో సీటురాగా స్థానికులు సదరువిద్యార్థి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడనిదేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ప్రతి ఏటా రూ.40 వేలు నాలుగు సంవత్సరాలు ఇస్తాననిహామీఇచ్చారు.ఇచ్చిమాట ప్రకారం మొదటి సంవత్సరం రూ.40వేలు అందించారు.మళ్లీ రెండో సంవత్సరం కూడా రూ.40 వేలచెక్కును సోమవారంఆయన స్వగృహం అన్నసాగర్‌లో చెక్‌ను విద్యార్థి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆల అందించారు.నిరుపేదలైన విద్యార్థులకు ఉన్నత విద్యకై తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థిక సహాయం అందించినందుకు విద్యార్థి తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

మక్తల్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు: ఐదు రైస్‌మిల్లులు సీజ్

రైస్ మిల్లులను సీజ్ చేస్తున్న అధికారులు

మక్తల్,జులై 31 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఐదు రైస్‌మిల్లులను సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం సాయంత్రం సీజ్ చేశారు. ప్రభుత్వానికి సకాలంలో బియ్యం ఇవ్వనందుకు ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. ఈ విషయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురురాజారావు, ఆనంద్, కాళప్పలను వివరణ కోరగా రైతుల నుండి మద్దతు ధర కింద సేకరించిన బియ్యాన్ని రైస్‌మిల్లుల యజమానులకు ఇవ్వగా వారు ప్రభుత్వానికి క్రషర్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంది. రైస్ మిల్లుల యజమానులు సకాలంలో సివిల్ సప్లైకి బియ్యం ఇవ్వనందున కలెక్టర్ మూడు సార్లు నోటీసులు జారీ చేశారని మిల్లు యజమానుల సమాధానం. నిర్లక్ష్యం వహించినందుకు రైస్ మిల్లులను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశాల మేరకు మక్తల్‌లో మూడు, మాగనూరులో రెండు రైస్ మిల్లులు సీజ్ చేశామన్నారు. మక్తల్ మండలంలోని నారాయణపేట మలుపు దగ్గర ఉన్న ఓమర్ 24 వేల 550, లిమ్రా రైస్ మిల్లు 47 వేల 919,స్టార్‌రైస్‌మిల్లు 45 వేలు, మాగనూరు మండలంలోని తెలంగాణ రైస్‌మిల్లు 17 వేల 540, వడ్డెవాట్ రోడ్డులో ఉన్న మల్లికార్జున రైస్‌మిల్లు 45వేల బస్తాల ధాన్యం తేడా ఉన్నందున తనిఖీ చేసి సీజ్‌చేయడం జరిగిందని తెలిపారు. కృష్ణమండలంలో రైస్ మిల్ యజమానులకు నోటీసులు ఇచ్చిన స్పందించలేదని తెలిపారు.